TELANGANA RISING
CURE - PURE - RARE

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

ఆగస్టు 2026

Vol. VIII, Issue 39




టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్లీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT
# టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
AUGUST 2026
Vol. VIII, Issue 39
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



మేరా భారత్ మహాన్... 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన ఎందరో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతో మంది మహానేతల మార్గదర్శకత్వమే మనమిప్పుడు పీలుస్తున్న ఈ స్వేచ్ఛా వాయువుల వెనుక ఉందని గుర్తుచేసుకోవాలి. నాటి నాయకత్వం చూపిన దారిలో పటిష్ఠమైన అడుగులు వేస్తూ, ఈ 80 ఏళ్ల ప్రస్థానంలో మన దేశం సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందిస్తూ, అహింసాయుత పోరాటం ద్వారా సాధించిన ఈ స్వాతంత్ర్యం మనకు ఎంతో విలువైనది. విశాలమైన దేశం, ఎన్నో మతాలు, ఎన్నో వర్గాలు, ఎన్నో భాషలు, విభిన్న ప్రాంతాలు, విభిన్న ఆచారాలతో కూడిన భారతదేశం 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతంపై నిలబడి, నాటి నుంచి నేటి వరకు ప్రపంచానికే తనదైన మార్గాన్ని చూపుతోంది. ఆనాడు ఎలాంటి మౌలిక వసతులు లేని పరిస్థితుల నుంచి నేడు జాబిల్లితో పాటు అంతరిక్షాన్ని అధ్యయనం చేసే స్థాయికి చేరుకుంది. హరిత విప్లవం, నీలి విప్లవం, సాంకేతిక విప్లవాలతో అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ ప్రగతి ప్రస్థానం ఇలాగే కొనసాగుతూ, ప్రపంచానికే మార్గదర్శిగా మన భారతావని ఎప్పటికీ నిలవాలి. ఆ దిశగా ఈ దేశ పౌరులుగా మన హక్కులను గుర్తించి, బాధ్యతలను నిర్వర్తిస్తూ మహోన్నత దేశంగా మన భారతదేశాన్ని నిలబెట్టడంలో అందరం కృషి చేయాలి. జై హింద్!

బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి
సీఈవో టి-సాట్


- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్‌బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరెంట్ అఫైర్స్: ఆగస్ట్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: మరణం తరువాత కూడా జీవితం... అవయవదానం!
- మనోమిత్ర: అతి ఉత్సాహం... అంతులేని నిరాశ... బైపోలార్ అసలు కథ!
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల విశేషాలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


## Education News

అంతర్జాతీయ యువజన దినోత్సవం.. నైపుణ్యాల అభివృద్ధిపై సీఎం రేవంత్ మార్గదర్శనం.



అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 12న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలతో పాటు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవసరమైన వేదికలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. పేదరికం, అసమానతలు, నిరుద్యోగం, వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయా వేదికల ద్వారా యువతను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (ఆర్.ఆర్.బి) లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతు అభ్యర్థు...

Continued on page 04

### TGPSC AEE

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 06

### GENERAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతలో టి-సాట్ చక్కటి మార్గదర్శకత్వం...

Continued on Page 08

### AROGYAMITHRA

మనిషి జీవితం చాలా విలువైనదని డాక్టర్ శ్రీ భూషణ్ రాజు స్పష్టం చేశారు. మరణం అనేది జీవితానికి ముగింపు మాత్రమేనని,...

Continued on page 11

### MANOMITHRA

బైపోలార్ డిజార్డర్ అనేది సాధారణ మూడ్ మార్పులు కాదని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ శ్రీలక్ష్మి పింగళి స్పష్టం చేశారు. ఒక వ్యక్తి

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## యువతకు ఉద్యోగ అవకాశాల కోసం ‘ఫౌండిట్’తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం

హైదరాబాద్: రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలను పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వ సంస్థైన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK), ఉద్యోగ–టాలెంట్ ప్లాట్‌ఫామ్ ‘ఫౌండిట్’తో ఆగస్టు 13న అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. విద్యార్థులు, ఉద్యోగార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణ, కెరీర్ సేవలు, మార్కెట్ సమాచారం, అప్‌స్కిల్లింగ్, ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం ఒప్పందం ప్రధాన ఉద్దేశం. TASKకు ఉన్న విద్యాసంస్థల నెట్‌వర్క్ ను ఫౌండిట్ టెక్నాలజీ, లేబర్ మార్కెట్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానించి విద్య నుంచి ఉద్యోగానికి మెరుగైన మార్గాలను ఏర్పాటు చేయనున్నారు.





తెలంగాణలో 2026–27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటాలోని B.E./B.Tech అడ్మిషన్ల ప్రక్రియకు తెలంగాణ ఉన్నత విద్యామండలి స్లైడింగ్ రౌండ్ ను చేపట్టింది. మూడు విడతల తర్వాత జరిగే తుది విడత ప్రవేశాలలో భాగంగా కేవలం ఆయా కాలేజీల్లోని బ్రాంచులలో మారేందుకు విద్యార్థులు నిర్దేశిత పోర్టల్‌లో ఆప్షన్లు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 15న వీటి ఫలితాల వెల్లడి తర్వాత స్పాట్ కౌన్సిలింగ్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

## టీఎస్ ఐసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు

తెలంగాణలో MBA, MCA కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన TS ICET-2026 కౌన్సెలింగ్‌లో తొలి విడత సీట్ల కేటాయింపును తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆగస్టు 11న ప్రకటించింది. అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా అలాట్‌మెంట్ ఆర్డర్ డౌన్‌లోడ్ చేసుకుని, కేటాయించిన కళాశాలలో ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్, ఫీజు చెల్లింపు ప్రక్రియను ఆగస్టు 14లోగా పూర్తి చేయాలి. సీటు పొందిన అభ్యర్థులు నిర్ణీత గడువులో రిపోర్ట్ చేయకపోతే తదుపరి కౌన్సెలింగ్ దశలో అవకాశంపై ప్రభావం పడే అవకాశం ఉంది.



## చరిత్రలో ఈ రోజు ఆగష్టు10

- భారతదేశ మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి జననం – 1894
- మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి జననం – 1914
- శాటిలైట్ లాంచింగ్ వెహికల్ (ఎస్ఎల్వి -3) ప్రారంభించబడింది – 1979
- ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం

“ఎదురు గాలికి గాలిపటం పైకి లేచినట్లే, విమర్శలు మనలో సాధించాలన్న తపనను పైకి లేచేలా చేస్తాయి” -మార్క్ ట్వైన్

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

## నీట్ యూజీ కౌన్సెలింగ్.. తొలి విడత ఛాయిస్ ఫిల్లింగ్ కొనసాగింపు



NEET-UG 2026కు సంబంధించిన దేశవ్యాప్త మెడికల్ కౌన్సెలింగ్ తొలి విడత ప్రక్రియను Medical Counselling Committee ప్రారంభించింది. MBBS, BDS తదితర కోర్సుల్లో All India Quota, కేంద్ర సంస్థలు, Deemed Universities తదితర సీట్ల కోసం అభ్యర్థులు తమ కాలేజీ, కోర్సు ప్రాధాన్యతలను నమోదు చేస్తున్నారు. తొలి విడత choice filling ఆగస్టు 13న ముగియగా, అనంతరం సీట్ల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతుంది. సీటు పొందిన అభ్యర్థులు కేటాయించిన కళాశాలలో నిర్ణీత గడువులో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.




UGC-NET June 2026 పరీక్షలకు సంబంధించిన provisional answer key, question paper, recorded responsesను NTA విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించింది. అభ్యర్థులు తమ సమాధానాలను అధికారిక పోర్టల్‌లో పరిశీలించి, తప్పులున్న సమాధానాలపై నిర్ణీత వ్యవధిలో అభ్యంతరాలు నమోదు చేసే అవకాశం ఉంటుంది. UGC-NET ఫలితాల ఆధారంగా JRF, Assistant Professor eligibility, PhD admissionకు సంబంధించిన తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది.

## ఎస్‌బీఐ క్లర్క్ ఉద్యోగాలకు 9,766 పోస్టులు.. దరఖాస్తులు ప్రారంభం



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026–27 సంవత్సరానికి Junior Associate (Customer Support & Sales) నియామకానికి 9,766 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్టు 11 నుంచి ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా SBI శాఖల్లో క్లరికల్ స్థాయి ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే ఈ నియామకంలో అభ్యర్థులకు ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలు ఉంటాయి. ఇదే సమయంలో SC/ST/OBC బ్యాక్‌లాగ్ ఖాళీల కోసం ప్రత్యేక డ్రైవ్‌లో మరో 1,538 పోస్టులకు దరఖాస్తులు ఆగస్టు 7 నుంచి 27 వరకు కొనసాగుతున్నాయి.




భారత రైల్వేల్లో Junior Engineer, Depot Material Superintendent, Chemical & Metallurgical Assistant తదితర సాంకేతిక పోస్టుల భర్తీకి Railway Recruitment Boards 4,098 ఖాళీలతో CEN 05/2025 నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టు 14 నుంచి ప్రారంభమవుతోంది. ఇంజినీరింగ్ డిగ్రీ, డిప్లొమా వంటి అర్హతలు ఉన్న అభ్యర్థులు పోస్టును బట్టి దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ ఆధారిత పరీక్షల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది.

"మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది" - ఆస్కార్ వైల్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB - ALP

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు



రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (ఆర్.ఆర్.బి) లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో అర్థిమెటిక్ సింపుల్ ఇంటరెస్ట్, టైం అండ్ వర్క్, పైప్స్ అండ్ సిస్టేర్న్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ ఎకానమీలో సెంట్రల్ గవర్నమెంట్ పాలసీ, సర్వీస్ సెక్టార్ పాఠాలతో పాటు మ్యాథమెటిక్స్ లో భాగంగా డెసిమల్ ఫ్రాక్షన్స్, సింప్లిఫికేషన్స్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

| |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Simple Interest (సరళ వడ్డీ) (పార్ట్-2) \| TSAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : World Heritage Sites (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Decimal Fractions \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Service Sector (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Compound Interest (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : World Heritage Sites (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Simplication \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Central Government Policy (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Compound Interest (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Tiger Reserves In India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : L.C.M - H.C.F (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Central Government Policy (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Defence Sector (Part-5) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part-4) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : పంచసూత్ర పథకం\| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography :AGRICULTURE (వ్యవసాయం) (పార్ట్-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Time and Work (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : FoI & Classical Dances of India (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : L.C.M - H.C.F (Part-2) \| T-SAT |

"తాత్కాలికంగా వచ్చే కష్టాలు భవిష్యత్తులో మన మంచి కోసమే అని తలచే వారు ఎప్పుడూ బాధపడరు" - కబీర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


| |
|---|
| RRB - ALP - 2026 \| Indian Economy - Central Government Policy (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Time and Work (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : L.C.M - H.C.F (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Central Government Policy (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Fol & Classical Dances of India (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Pipes And Cistern (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Atomic & Nuclear Power Plants In India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : L.C.M - H.C.F (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics : Waves (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Pipes And Cistern (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Agriculture Revolutions In India \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics : Waves (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics : Waves (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 11

- 2008 ఒలింపిక్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత షూటర్ అభినవ్ బింద్రా ఒలింపిక్ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు – 2008
- నటుడు, నిర్మాత మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పైడి జైరాజ్ మరణం – 2000
- దువ్వూరి సుబ్బారావు పుట్టినరోజు (ఇండియన్ ఎకనామిస్ట్, మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 22 వ గవర్నర్) – 1949

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. తెలంగాణ మూవ్మెంట్ లో జై ఆంధ్రా మూవ్మెంట్, ఆరు సూత్రాల పథకం, రాష్ట్రపతి ఉత్తర్వులు పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. తెలంగాణ ఎకానమీలో నేషనల్ ఇన్ కమ్, ఇండస్ట్రీయల్ సెక్టార్ పాఠాలతో పాటు తెలంగాణ జియోగ్రఫీలో భాగంగా ఇండియా ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, అగ్రికల్చర్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.




"అత్యంత అదృష్టవంతులు ఎవరంటే అభినందించడం తప్ప అసూయపడటం తెలియనివారు" - కన్‌ఫ్యూషియస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Defence Sector (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : జై ఆంధ్ర ఉద్యమం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography : India - Transport (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Defence Sector (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : ఆరు సూత్రాల పథకం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography : India - Transport (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Defence Sector (Part-4) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : ఆరు సూత్రాల పథకం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography : India -Electricity (భారతదేశం - విద్యుత్ శక్తి) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Defence Sector (Part-5) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - National Income (జాతీయ ఆదాయం) (Part-4) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : పంచసూత్ర పథకం\| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography :AGRICULTURE (వ్యవసాయం) (పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Energy Resources (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Industrial Sector (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: రాష్ట్రపతి ఉత్తర్వులు ఆర్టికల్ 371-డి (పార్ట్-1) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography: AGRICULTURE (వ్యవసాయం) (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Energy Resources (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Industrial Sector (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: రాష్ట్రపతి ఉత్తర్వులు ఆర్టికల్ 371-డి (పార్ట్-2) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography: Demography (జనాభా) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Energy Resources (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Industrial Sector (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: జయ భారత్ రెడ్డి కమిటీ మరియు సుందరేషణ్ కమిటీ \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography: Demography (జనాభా) (Part-2) \| T-SAT |

"ఓర్పుతోపాటు నేర్పు ఉన్న వారికి ఏ పనిలోనైనా విజయం తథ్యం" - విలియం షేక్‌స్పియర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్ : ప్రత్యేక అవగాహన తరగతులు

టూరిజం అండ్ మేనేజ్ మెంట్ కోర్సుల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం పది నుండి పది గంటల ముప్పై నిముషాల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఎనిమిది నుండి ఎనిమిది గంటల ముప్పై నిముషాల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. టూరిజం అండ్ మేనేజ్ మెంట్ లో డిజర్ట్ అండ్ కోస్టల్ టూరిజం, ఫెస్టివల్స్ & ఫేర్స్ ఆజ్ టూరిజం రిసోర్సేస్, ట్రాన్స్పోర్ట్ సిస్టమ్ ఇన్ టూరిజం పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.




## Tourism & Travel Management


| |
|---|
| Tourism & Travel Management: Module 17 \| Desert Tourism & Coastal Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 18 \| Festivals and Fairs as Tourism Resources \| T-SAT |
| Tourism & Travel Management: Module 19 \| Handicrafts, Textiles & Folk Arts In Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 20 \| Cuisine & Culinary Tourism In India \| T-SAT |
| Tourism & Travel Management: Module 21 \| Transport System In Tourism (Roadways , Railways) \| T-SAT |
| Tourism & Travel Management: Module 22 \| Accommodation Sector \| T-SAT |
| Tourism & Travel Management: Module 23 \| Tourism Services And Operations \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు12

| |
|---|
| అంతర్జాతీయ యువజన దినోత్సవం |
| భారతదేశపు భౌతిక శాస్త్రవేత్త, భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థ కు ఆద్యుడు విక్రం సారాభాయ్ జననం – 1919 |
| జాతీయ లైబ్రేరియన్స్ రోజు – 1892 |
| సిపిఎం నాయకుడు సీతారాం ఏచూరి పుట్టినరోజు – 1952 |

## Gs for all CE

## పోటీ పరీక్షల సన్నద్ధతకు టి-సాట్ 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' కార్యక్రమం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతలో టి-సాట్ చక్కటి మార్గదర్శకత్వం అందిస్తోంది. వివిధ పుస్తకాలు, మ్యాగజైన్లు, వార్తా పత్రికలు, టెలివిజన్ కార్యక్రమాలను అనుసరించే అవసరం లేకుండా అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా రూపొందించిన 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పిస్తోంది. పరీక్షల్లో ఎదురయ్యే ప్రశ్నల తీరును దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల జ్ఞానాన్ని పెంపొందించేలా ఈ తరగతులను రూపొందించారు. దీనిలో భాగంగా గతవారం ఇండియన్ ఎకానమీ, పాలిటీ, రీజనింగ్, తెలంగాణ చరిత్ర వంటి కీలక అంశాలపై నిపుణులు గైడెన్స్ తరగతులను అందించారు.

"తీరిక లేకుండా మంచి పనుల్లో నిమగ్నమై ఉండేవారు నిత్యం సంతోషంగా ఉంటారు" - ఫ్రాంక్లిన్

Continuation...

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Indian Economy - Agriculture Sector (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Polity & Constitution - Source \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Reasoning (Non-Verbal) - Counting Number of Figures (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - 1952 Mulki Udyamam \| General Studies for All Competitive Exams |
| Indian Economy - Agriculture Sector (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Reasoning (Non-Verbal) - Counting Number of Figures (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Polity - Indian Polity & Constitution - Evolution of Constitution (P-1) \| General Studies for All CE |
| Telangana Movement - ఫజల్ అలీ కమిటీ ఏర్పాటు-నివేదిక (Part-1) \| General Studies for All CE |
| Polity - Indian Polity & Constitution - Evolution of Constitution (P-2) \| General Studies for All CE |
| Telangana Movement - ఫజల్ అలీ కమిటీ ఏర్పాటు-నివేదిక (Part-2) \| General Studies for All CE |
| Reasoning (Non-Verbal) - Dot Location \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Bharatadesha Janabha (Part-1) (భారతదేశ జనాభా) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Bharatadesha Janabha (Part-2) (భారతదేశ జనాభా) \| General Studies for All CE \| T-SAT |
| Indian Polity & Constitution - Features \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Reasoning (Non-Verbal) - Mirror & Water Image \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Telangana Pranthiya Committee \| General Studies For All CE \| T-SAT |
| Indian Economy - Bhaaratha Aarthika Vyavastha - Dravyam (Money) \| General Studies for All Comp Exams |
| Indian Polity & Constitution - Schedule \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Logical Reasoning - Syllogism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - పెద్ద మనుషుల ఒప్పందం (Pedda Manushula Oppandam) \| General Studies For All CE |
| Logical Reasoning - Syllogism (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - ద్రవ్యోల్బణం (Inflation) (Part-1) \| General Studies for All Competitive Exams |
| Indian Polity & Constitution - Preamble \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Telangana Movement - 1969 Udyamaniki Karanalu & Gamanam \| General Studies for All Competitive Exams |
| Indian Economy - ద్రవ్యోల్బణం (Inflation) (Part-2) \| General Studies for All Competitive Exams |
| Indian Polity & Constitution - Union and its Territories \| GS for All Competitive Exams \| T-SAT |
| Logical Reasoning - Statement Assumption \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - 1969 ఉద్యమంలో వివిధ వర్గాల పాత్ర \| General Studies for All Competitive Exams |

"ఆటంకాలెదురయ్యే కొద్దీ మనం మరింత దృఢంగా ఆ పనిని పూర్తి చెయ్యాలనే పట్టుదలను పొందాలి" - బ్రూస్‌లీ


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 13

- క్యూబా రాజకీయ నాయకుడు ఫిడేల్ కాస్ట్రో జననం – 1926
- ప్రముఖ సమాజ సేవకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ మరణం – 1910
- తెలుగు నటుడు రావు గోపాలరావు మరణం – 1994
- సినీ నటి వైజయంతిమాల బాలి పుట్టినరోజు – 1933
- సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ స్వాతంత్ర్య దినోత్సవం – 1960

### సమకాలీన అంశాలపై టి-సాట్ గైడెన్స్




పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే సిలబస్‌లోని అంశాలపై పట్టు సాధించడంతో పాటు దేశ, రాష్ట్ర, అంతర్జాతీయ పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం అవసరం. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు అవసరమైన సమకాలీన సమాచారాన్ని అందించేందుకు టి-సాట్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమాన్ని రూపొందించి ప్రసారం చేస్తోంది. దీనిలో భాగంగా గత వారం ఆగస్ట్-2026 అంతర్జాతీయ అంశాలను విషయ నిపుణులు కార్యక్రమంలో ప్రస్తావించారు. అందులో వెనిజులా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి వైదొలగాలని తీసుకున్న నిర్ణయం, 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగాన్ని నిషేధించే బిల్లును ఫ్రాన్స్ ఆమోదించడం, యునైటెడ్ కింగ్‌డమ్ కొత్త ప్రధానమంత్రిగా ఆండీ బర్న్‌హామ్ నియామకం వంటి మరెన్నో ముఖ్యమైన పరిణామాలను ప్రస్తావించారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 14

- అమెరికన్ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు మ్యాజిక్ జాన్సన్ పుట్టినరోజు – 1959
- హిందీ చిత్ర హాస్యనటుడు జానీ లివర్ పుట్టినరోజు – 1957
- హిందీ సినీ నటుడు షమ్మీ కపూర్ మరణం – 2011
- ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త మరియు నోబెల్ గ్రహీత ఫ్రెడెరిక్ జోలియట్ క్యూరీ మరణం – 1958
- మాగంటి బాపినీడు జయంతి (స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగులో విజ్ఞాన సర్వస్వ ప్రచురణకర్త) - 1895

"సంతోషంగా జీవించేందుకు సులభమైన మార్గం నిజాయతీగా ఉండటమే" - రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET



## EMPLOYMENT News

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రైల్ కోచ్ ఫ్యాక్టరీ తదితర సంస్థల్లో పలు పోస్టులు, ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ లో లా కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

# EMPLOYMENT News

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్, సీనియర్ మేనేజర్, టెక్నికల్ ఆఫీసర్ తదితర పోస్టులు
- బెంగళూరు – హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- ముంబై - రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రీసెర్చ్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ తదితర పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జూనియర్ అసోసియేట్(కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్) పోస్టులు
- సికింద్రాబాద్ భారత రక్షణ మంత్రిత్వశాఖ – డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ క్వాలిటీ అస్యూరెన్స్ లో టెక్నీషియన్ గ్రూప్ సి, నాన్ మినిస్టీరియల్ పోస్టులు
- ముంబై - ఇన్ కమ్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రైబ్యునల్ లో సెక్రటరీ పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ మోడలర్స్ పోస్టులు
- కపుర్తాలా - రైల్ కోచ్ ఫ్యాక్టరీలో అప్రెంటిస్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జూనియర్ అసోసియేట్(కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్) పోస్టులు
- పూణే - హైఎనర్జీ మెటీరియల్స్ రిసెర్చ్ ల్యాబొరేటరీలో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టులు
- ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ లో లా కోర్సుల్లో ప్రవేశాలు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆరోగ్యమిత్ర : మరణం తరువాత కూడా జీవితం... అవయవ దానం!



మనిషి జీవితం చాలా విలువైనదని డాక్టర్ శ్రీ భూషణ్ రాజు స్పష్టం చేశారు. మరణం అనేది జీవితానికి ముగింపు మాత్రమేనని, మానవత్వానికి కాదని ఆయన వివరించారు. అవయవ దానం ద్వారా ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా అనేక మందికి కొత్త జీవితాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో అవయవ దానానికి సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలను ఆయన సులభంగా వివరించారు. బ్రెయిన్ డెత్, అవయవ దానం ప్రక్రియ, దాతల అర్హత, కుటుంబ సభ్యుల పాత్ర, అవయవాల కేటాయింపు విధానం, చట్టపరమైన నియమాలు, అక్రమ రవాణా నివారణ వంటి అంశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించారు. అలాగే అవయవ దానం చేయడం వల్ల సమాజంలో ఏర్పడే సానుకూల మార్పులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులకు కలిగే ప్రయోజనాలు గురించి కూడా ఆయన ఉదాహరణలతో వివరించారు.

అవయవ దానం గురించి సమాజంలో ఉన్న అపోహలను తొలగిస్తూ, ప్రతి కుటుంబం ఈ విషయంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. భయాలు, అపనమ్మకాలు లేకుండా ముందుకు వచ్చి అవయవ దానానికి అంగీకరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని ఆయన సూచించారు. మరణం తర్వాత కూడా మన అవయవాల ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది. అలాగే ప్రతి ఒక్కరూ ఈ మహత్తర సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 15

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ను స్థాపించారు – 1969
- ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా వెంకటప్పయ్య మరణం – 1948
- భారతదేశము లో పోస్టలు ఇండెక్సు నంబరు (PIN) అమలు లోకి వచ్చింది – 1972
- మద్రాస్ హైకోర్టును ప్రారంభించారు – 1862
- సుప్రసిద్ధ బెంగాలీ పండితుడు, కవి అరవిందుదు జననం – 1872
- ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ జననం – 1769
- భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన రోజు – 1947
- ఢిల్లీలో దేశవ్యాప్తంగా కలర్ టెలికాస్టింగ్ మరియు టీవీ జాతీయ కార్యక్రమం ప్రారంభమైంది – 1982

"భయపడటం ఎప్పుడు మానేస్తామో అప్పుడే మన జీవితం మొదలైనట్లు" - చెగువేరా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## అతి ఉత్సాహం... అంతులేని నిరాశ... బైపోలార్ అసలు కథ!




బైపోలార్ డిజార్డర్ అనేది సాధారణ మూడ్ మార్పులు కాదని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ శ్రీలక్ష్మి పింగళి స్పష్టం చేశారు. ఒక వ్యక్తి కొన్ని రోజుల పాటు అసాధారణ ఉత్సాహంతో ఉండడం, మరికొన్ని రోజుల పాటు తీవ్రమైన నిరాశలోకి వెళ్లడం వెనుక మానసిక ఆరోగ్య సమస్య ఉండవచ్చని ఆమె వివరించారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో బైపోలార్ డిజార్డర్‌కు సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలను ఆమె సులభంగా వివరించారు. మానియా అంటే ఏమిటి, డిప్రెషన్ దశలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి, సాధారణ మూడ్ మార్పులకు మరియు బైపోలార్ డిజార్డర్‌కు మధ్య ఉన్న తేడాలు ఏమిటి వంటి అంశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించారు. అలాగే ఈ వ్యాధికి గల కారణాలు, నిర్ధారణ విధానం, చికిత్సలో మందులు మరియు సైకోథెరపీ పాత్ర, నిద్ర మరియు జీవనశైలి ప్రాముఖ్యత గురించి కూడా ఆమె వివరంగా తెలియజేశారు. చికిత్సను క్రమం తప్పకుండా కొనసాగిస్తే బైపోలార్ డిజార్డర్ ఉన్న వ్యక్తులు కూడా సాధారణ జీవితాన్ని గడపగలరని ఆమె తెలిపారు. బైపోలార్ డిజార్డర్ గురించి సమాజంలో ఉన్న అపోహలను తొలగిస్తూ, ఇది వ్యక్తిత్వ బలహీనత కాదని, సరైన సమయంలో వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యమని ఆమె చెప్పారు. కుటుంబ సభ్యుల సహకారం, అవగాహన, ప్రేమ రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె వివరించారు.మానసిక ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా వాటిని గుర్తించి, అవసరమైనప్పుడు నిపుణులను సంప్రదించడం ద్వారా మెరుగైన జీవితం సాధ్యమవుతుందనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 16

- ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస మరణం – 1886
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి జననం – 1920
- ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సర్దార్ బిరుదాంకితుడు గౌతు లచ్చన్న జననం – 1909
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య జననం – 1919
- భారత్ రత్న, భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మరణం – 2018

## టి-సాట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






"గొప్ప పనులు చెయ్యడానికి ఒకే ఒక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడమే" - స్టీవ్ జాబ్స్

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

ఆగష్టు 17th

RYTHUMITRA

04:00PM – 05:00PM

ఆగష్టు 20th

MANOMITHRA

04:00PM – 05:00PM

ఆగష్టు 21th

AAROGYAMITRA

04:00PM – 05:00PM

ఆగష్టు 22nd

VYAVASAYAM

04:00PM – 05:00PM






All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగష్టు 18th HORTICULTURE 04:00PM – 05:00PM<br>ఆగష్టు 19th SAGUCHATTALU 04:00PM – 05:00PM<br>ఆగష్టు 23rd Spoorthy 11:00AM – 12:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు TGPSC AEE RECRUITMENT<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>07:00AM – 07:30AM 07:30AM – 08:00AM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు<br>TOURISM & TRAVEL MANAGEMENT COURSE<br>10:00AM – 10:30AM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 09:30PM 09:30PM – 10:00PM<br>10:00PM – 10:30PM 10:30PM – 11:00PM | ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు<br>TOURISM & TRAVEL MANAGEMENT COURSE<br>08:00PM – 08:30PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>06:00 AM to 06:30 AM 06:30 AM to 07:00 AM<br>07:00 AM to 07:30 AM 07:30 AM to 08:00 AM<br>ఆగష్టు 23rd AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>ఆగష్టు 23rd MANOMITHRA 12:00PM – 01:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు DR. BROAU 01:00PM – 02:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM 09:00PM - 10:00PM<br>ఆగష్టు 17th - ఆగష్టు 23rd వరకు OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: 2 నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br><br>ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>DR. BRAOU<br>02:00PM – 03:00PM<br><br>ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>TOURISM & TRAVEL MANAGEMENT COURSE<br>10:00AM – 10:30AM<br><br>ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 09:30PM 09:30PM – 10:00PM<br>10:00PM – 10:30PM 10:30PM – 11:00PM | ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM<br>07:30PM – 08:00PM<br><br>ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM<br>09:00PM - 10:00PM<br><br>ఆగష్టు 03rd - ఆగష్టు 09th వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET